క్లుప్తంగా

జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ



జిల్లా జడ్జికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్పీ

చిత్తూరు అర్బన్: చిత్తూరు ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను ఎస్పీ మణికంఠ చందోలు కలిశారు. చిత్తూరు నగరంలోని జిల్లా న్యాయస్థానాల సముదాయంలో బుధవారం జిల్లా జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో మచిలీపట్నం నుంచి చిత్తూరుకు అరుణ సారిక బదిలీపై వచ్చారు.

క్రీడాకారులకు అభినందనలు



ఎస్‌ఈని కలిసిన ఉద్యోగులు

చిత్తూరు కార్పొరేషన్: ఇటీవల విజయవాడలో విద్యుత్ ఉద్యోగులకు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఇందులో జిల్లా నుంచి పాల్గొని ప్రతిభ చాటిన క్రీడాకారులను బుధవారం ఎస్‌ఈ ఇస్మాయిల్ అహ్మద్ అభినందించారు. ఎస్‌ఈ కార్యాలయానికి వచ్చిన విజేతలు టగ్ ఆఫ్‌వార్‌లో మొదటి స్థానం, కబడ్డీలో రెండో స్థానం గెలిచామని జ్ఞాపికలను చూపించారు. పోటీల్లో ప్రతిభ చాటిన ముత్తిరేవుల, జీడీనెల్లూరు, చిత్తూరు రూరల్స్ లైన్ ఇన్‌స్పెక్టర్లు కుమార్, వెంకటేష్, కనిక్‌రాజ్, చిత్తూరు రూరల్స్ జేఎల్‌ఎంలు కుమార్, అఖిల్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఈఈ జగదీష్, డీఈ ఆనంద్ పాల్గొన్నారు.

పోలీసు కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబీకులకు చెక్కు అందజేస్తున్న ఏఎస్పీ

చిత్తూరు అర్బన్: చిత్తూరు పోలీసుశాఖలో పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన శ్యామల కుమారి కుటుంబానికి జిల్లా పోలీసుశాఖ తరపున రూ.1.50 లక్షల ఆర్థిక సాయాన్ని బుధవారం అందచేశారు. అటాచ్‌మెంట్‌పై క్లాస్–4 ఉద్యోగిగా తిరుపతిలో పనిచేస్తూ, శ్యామలకుమారి రెండు రోజుల క్రితం మృతి చెందారు. ఈమె కుమారుడు పృథ్వికి ఐడీఆర్‌ఎఫ్ ఫండ్ నుంచి రూ.లక్ష, విడో ఫండ్ నుంచి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని చిత్తూరులోని పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ రాజశేఖర్‌రాజు అందచేశారు.

నిర్మాణ విభాగం కార్యాలయాల ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఈ ఇస్మాయిల్‌అహ్మద్

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా ట్రాన్స్‌కో నిర్మాణ విభాగం కార్యాలయాన్ని ఎస్‌ఈ ఇస్మాయిల్‌అహ్మద్ ప్రారంభించారు. స్థానిక గాంధీరోడ్డులోని ఈఈ కార్యాలయ ఆవరణలో బుధవారం పై అంతస్తు భవనాన్ని వీటికి కేటాయించారు. ఇందులో ఈఈ, ఇద్దరు డీఈల కార్యాలయాలను ఎస్‌ఈ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఈఈ అమర్‌బాబు, మునిచంద్ర, సురేష్, జగదీష్, డీఈ మాధవ్‌రావు, రెడ్డికుమార్, ప్రసాద్, ఆనంద్, ఏఈలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో నేల సారవంతం



పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

గుడిపాల: రైతులు భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా రాబోయే సీజన్‌లో పంటలు సారవంతంగా పండించి అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారులు లక్ష్మీప్రసన్న, మాధవి అన్నారు. మండలంలోని 197రామాపురం గ్రామంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వరికోతలు పూర్తయిన భూముల్లో నేల సారం కోల్పోకుండా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం భూసార పరీక్షలను నిర్వహించారు.

వ్యర్థాల చెరువు



చిత్తూరు మండలం చెర్లోపల్లి జ్యూస్ ఫ్యాక్టరీలోని వ్యర్థాలను బయటకు వదిలేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతం చెరువును తలపిస్తూ, దుర్వాసన వెదజల్లుతోంది. పాములకు ఆవాసంగా తయారైంది. దీంతోపాటు భూగర్భజలాలు కలుషితం కావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

- కాణిపాకం



బంగారుపాళెంలో 55 శాతం ఉత్తీర్ణత



ఏపి హేమ



పునీత్‌సాయి



ఇందుప్రియ



హేమ

బంగారుపాళెం: పదవ తరగతి ఫలితాల్లో మండలంలో 55 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ నాగేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. మండలంలో 785 మంది పరీక్షలు రాయగా 435 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలురు 199 మంది, బాలికలు 236 మంది ఉన్నారు. 350 మంది ఫెయిలయ్యారని తెలిపారు. మండలంలోని మంగళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఏపి హేమ 600 మార్కులకు గాను 592 మార్కులు, పునీత్‌సాయి 584, ఎస్ హేమ 584 మార్కులు సాధించారన్నారు. మండలంలోని గుండ్లకట్టమంచి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి చరణ్ 576, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇందు ప్రియ 570 , బోడబండ్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థి సత్య 563, మొగిలి మిట్టూరు జెడ్పీహైస్కూల్ విద్యార్థి దీపశ్రీ 559, టేకుమంద జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి త్రినేత్ర 557, ఎగువరాగిమానుపెంట జెడ్పీ హైస్కూల్ విద్యార్థి చరిష్మా 541, తుంబకుప్పం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి గుణశ్రీ 518 మార్కులు సాధించినట్లు చెప్పారు. విజేత పాఠశాలకు చెందిన జాహ్నవి 587, ఉషోదయా ఉన్నత పాఠశాలకు చెందిన ప్రణతి 586, సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలకు చెందిన కుసుమ 580, విద్యార్థి ఉన్నత పాఠశాలకు చెందిన లోహిత్‌నబి 560, సరోజినీ ఉన్నత పాఠశాల విద్యార్థి జోషిత 560, రాయల్ ఉన్నత పాఠశాల విద్యార్థి హాసిని 577 మార్కులు సాధించినట్లు వెల్లడించారు.

గుడిపాలలో 95.62 శాతం ఉత్తీర్ణత



మౌనిషా



సింధుభార్గవి



ఇడియాగ్లాడిస్

గుడిపాల: మండలంలో 95.62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి హసన్‌బాషా తెలిపారు. ఏఎల్‌పురం పాఠశాలలో 30 మందికి 30 మంది ఉత్తీర్ణత సాధించారు. కమ్మతిమ్మాపల్లెలో 39 మందికి గాను 37 మంది, బొమ్మసముద్రంలో 60 మందికి గాను 58 మంది, చిత్తపారలో 16మందికి గాను 14మంది, నరహరిపేట హైస్కూల్‌లో 90 మందికి గాను 85 మంది, సీఎస్ఆర్ పాఠశాలలో 9మందికి గాను 9 మంది, శ్రీరంగంపల్లె హైస్కూల్‌లో 30 మందికి గాను 29 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలియజేశారు. సీఎస్ఆర్ పాఠశాలకు చెందిన మోనిషా 570, కమ్మతిమ్మాపల్లె పాఠశాలకు చెందిన సింధుభార్గవి 568, బొమ్మసముద్రం పాఠశాలకు చెందిన ఇడియాగ్లాడిస్ 566 మార్కులు సాధించారు. గుడిపాల మండలంలో 274 మందికి గాను 262మంది ఉత్తీర్ణత సాధించారు.

ఐరాలలో 68 శాతం ఉత్తీర్ణత



రోహిత్



జయంత్

ఐరాల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఐరాల మండలం 68 శాతం ఉత్తీర్ణత సాధించింది. గత ఏడాది 99 శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం భారీగా తగ్గింది. మండలంలో 7 జెడ్పీ, ఒక ప్రైవేట్ హైస్కూళ్లకుగాను 381 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 262 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎం.పైపల్లె జెడ్పీ హైస్కూల్ విద్యార్థి పి.జయంత్ 583 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించినట్లు ఎంఈఓ రుషేంద్రబాబు తెలిపారు. ఐరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 50 శాతం, కాణిపాకం జెడ్పీ హైస్కూల్ 93 శాతం, ముదిగోళం జెడ్పీ హైస్కూల్ 38 శాతం, నాంపల్లె జెడ్పీ హైస్కూల్ 46 శాతం, ఎం.పైపల్లె జెడ్పీ హైస్కూల్ 55 శాతం, పొలకల జెడ్పీ హైస్కూల్ 87 శాతం, పుత్రమద్ది జెడ్పీ హైస్కూల్ 50 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.

సత్తా చాటిన ప్రైవేట్ స్కూల్

స్థానిక సమత ఇంగ్లిష్ మీడియం స్కూలు విద్యార్థి రోహిత్ 589 మార్కులు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ సురేందర్‌రెడ్డి తెలిపారు. 8 మంది పరీక్షలకు హాజరుకాగా 7 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి రోహిత్‌ను కరస్పాండెంట్, స్కూల్ యాజమాన్యం అభినందించారు.

తొలి విజయం.. భవిత పదిలం

- సత్తా చాటిన సర్కారు బడుల విద్యార్థులు
- పోటీ పడిన కార్పొరేట్ విద్యార్థులు
- ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు

పూతలపట్టులో పది పరీక్ష ఫలితాలు

పూతలపట్టు(కాణిపాకం): పూతలపట్టు మండలంలో 90శాతం ఉత్తీర్ణతను సాధించారు. మొత్తం 446 మంది పరీక్షలకు హాజరు కాగా 338 మంది ఉత్తమ ఫలితాలను సాధించారు. పి.కొత్తకోట జెడ్పీ హైస్కూల్‌కు చెందిన దినేష్ 586, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌కు చెందిన మోహన్‌క్రిష్ణ 585, తలపులపల్లి పాఠశాలకు చెందిన యామిని 582 మార్కులు సాధించారు. పలు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.

తవణంపల్లెలో 80 శాతం ఉత్తీర్ణత



ఎస్.మౌనిష్



పూర్ణిషా



షణ్ముగప్రియ

తవణంపల్లె: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు హేమలత, త్యాగరాజులు రెడ్డి తెలిపారు. మండలంలోని 362 మంది విద్యార్థులకు గాను 293 మంది ఉత్తీర్ణ సాధించారు. తవణంపల్లె హైస్కూల్ విద్యార్థి ఎస్.మౌనిష్ 554, అరగొండ బాలికల హైస్కూల్ విద్యార్థిని షణ్ముగప్రియ 552 మార్కులు సాధించారు. మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 138 బాలురు, 109 మంది బాలికలు పరీక్షలు రాయగా 88 మంది బాలురు, 93 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. శ్రీవినాయక విద్యామందిర్ విద్యార్థిని పూర్ణిషా 587, ప్రజ్ఞారెడ్డి 585, అపోలో ఇషా విద్యాలయ విద్యార్థిని కేఎస్ లాస్య 581 మార్కులు సాధించారు.

నగరంలోని ప్రైవేట్ విద్యార్థుల ప్రతిభ

చిత్తూరు కలెక్టరేట్: నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఆ విద్యార్థులను ఆయా పాఠశాలల నిర్వాహకులు అభినందించారు.



సత్తా చాటిన సంసిద్ధ్ క్యాంఫర్డ్ విద్యార్థులు

- నగరంలోని సంసిద్ధ్ క్యాంఫోర్డ్ పాఠశాలలో సంధ్య 593, ధీరజ్ 592 మార్కులు సాధించారని ఆ పాఠశాల చైర్మన్ శ్రీ వాసా శ్రీనివాసులు, కరస్పాండెంట్ సీఆర్ మహేష్ తెలిపారు. బుధవారం ఉత్తమ ఫలితాలు సాధించిన ఆ విద్యార్థులను అభినందించారు.



విజ్ఞానదీప్తి విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

- నగరంలోని విజ్ఞానదీప్తి విద్యాసంస్థల్లో హర్షిత రెడ్డి, ఊహశ్రీ 590, భర రెడ్డి 587, వినీత్‌రెడ్డి 583, దివ్యచంద్రిక, పద్మశ్రీ 578, హర్షవర్ధన్ 576, నిహారి క, శశాంత్‌రెడ్డి, 574, వెంకటజోగేంద్ర 573, ధనుష్ 571, సాయి జశ్వంత్ 569, ఐశ్వర్య 568, మౌనిక కుమారి 562, అర్పిత్ 561, తన్మయ్ 561 మార్కు లు సాధించగా, వారిని కరస్పాండెంట్లు నరేష్‌చంద్రారెడ్డి, ప్రకాష్‌చంద్రారెడ్డి అభినందించారు.



శ్రీచైతన్య విద్యార్థులకు ఎంఈవో సెల్వరాజ్ అభినందన

- నగరంలోని శ్రీచైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న రోహిన్ చౌదరి 595, మధుమిత 593, హేమంత్ శశాంక్ 593, శ్రావ్య 592, విఖ్యాత్ 591, సాత్విక్ 591, హుమతహాసిన్ 590, అల్లా బక్ష్ 590, కావ్య 590 మార్కులు సాధించారు., వారిని ఏజీఎం సురేష్, రీజనల్ ఇన్‌చార్జి చక్రధర్, ఎంఈవో సెల్వరాజ్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఏడీ శైలజ

- నగరంలోని విజయం పాఠశాలలో వరుణ్ తేజ్ 590, షబ్నమ్ 587, పవిత్ర 584, రిహాన్ 584, మోహిత్‌రెడ్డి 582 మార్కులు సాధించారు. వారిని ఆ పాఠశాల చైర్మన్ తేజోమూర్తి, అకడమిక్ డైరెక్టర్ శైలజ అభినందించారు.



అభినందిస్తున్న కరస్పాండెంట్ మోహన్‌రెడ్డి

- నగరంలో సంతపేట వద్ద ఉన్న రెయిన్ బోస్ పాఠశాలలో యువదీపు 585, కేసిని ప్రియ, లయ 584, సోమశేఖర్‌రెడ్డి 582 మార్కులు సాధించారు. వారిని కరస్పాండెంట్ మోహన్‌రెడ్డి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న లిటిల్ రోజ్ నిర్వాహకులు

- నగరంలోని ఇందిరానగర్‌లో ఉన్న లిటిల్ రోజ్ పాఠశాలలో చదువుతున్న శేషాద్రి 580, యామిని 560, పూర్ణిమ 548, సూర్య ప్రకాష్ 541, ఇషాంత్ 512 మార్కులు సాధించారు. వారిని ఆ పాఠశాల కరస్పాండెంట్ గోపాలకృష్ణమూర్తి, డైరెక్టర్‌లు లోహిత్, రాధిక, అకడమిక్ ఇన్‌చార్జి దుర్గాశ్రీ అభినందించారు.
- నగరంలోని 75 దొడ్డిపల్లిలో ఉన్న ప్రకాశం విద్యాలయలో మోనిక 587, వైష్ణవి 586, సిరి, అష్రఫ్ అలీ 578, చారులత, మోహిత్ సాయి 577 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ సందీప్ అభినందించారు.



ప్రకాశం విద్యాలయ విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ సందీప్

- నగరంలోని మురుగానపల్లిలో ఉన్న కేశవరెడ్డి పాఠశాలలో రేష్మ 594, అర్హాన్ జునైద్ 587, లాలిత్య 586, తుషారిక 585, జశ్విత, యశస్విని 584, జ్యోత్స్న 582 మార్కులు సాధించగా, వారిని ప్రిన్సిపల్ ముఖీద్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ముఖీద్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా

యాదమరి: మండల వ్యాప్తంగా 412 మంది విద్యార్థులకు గాను 265 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని దిగువకణతల చెరువుకు పాఠశాలకు చెందిన భూమిక 576 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. కె.గొల్లపల్లి పాఠశాలకు చెందిన ఎం.ద్రాక్షాయణికి 563, యాదమరి పాఠశాల విద్యార్థిని పల్లవి 561, గొల్లపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థి 555 మార్కులతో మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించారు.

కశ్మీర్‌లో దాడి చేసిన ఉగ్రవాదులను శిక్షించాలి



ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న పాత్రికేయులు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): కాశ్మీర్‌లో భారతీయులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని చిత్తూరు ప్రెస్‌క్లబ్, ఏపీయూడబ్ల్యూజే పాత్రికేయులు డిమాండ్ చేశారు. ముష్కరుల తూటాలకు బలైన భారతీయులకు నివాళులర్పిస్తూ.. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట నిందితులను శిక్షించాలని నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వల్ల భారతీయుల ఐక్యత, దేశ సమగ్రతను బలహీనపరచలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి రమేష్‌బాబు, కాళేశ్వరరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శి లోకనాథన్, మురళీకృష్ణ, నాయకులు అశోక్‌కుమార్, హేమంత్ కుమార్, వీరరాఘవులు నాయుడు, శివప్రసాద్, బాలసుందరం, రాజేష్, శ్రీనివాసులు, తిరుమలయ్య పాల్గొన్నారు.

సందడిగా కళాశాల వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

గుడిపాల: మండల కేంద్రంలోని సీఎస్ఆర్ కళాశాలలో బుధవారం వార్షికోత్సవం సందడిగా సాగింది. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ లోకేష్ మాట్లాడుతూ కళాశాలలో విద్యాప్రమాణాలు అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. ప్రిన్సిపల్ రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్జున్, అధ్యాపకులు రంజిత్‌కుమార్, హేమంత్‌కుమార్, జోయల్, కస్తూరి, రాధిక పాల్గొన్నారు.

ప్రేమ్‌కుమార్ మృతి బాధాకరం



ప్రేమ్‌కుమార్‌కు నివాళులర్పిస్తున్న విజయానందరెడ్డి

గుడిపాల: ప్రేమ్‌కుమార్ మృతి చాలా బాధాకరమని వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయానందరెడ్డి అన్నారు. కుప్పిగానిపల్లెకు చెందిన ప్రేమ్‌కుమార్(75) వారం రోజుల క్రితం ఆస్పత్రిలో చేరి, చికిత్స పొందుతూ మృతి చెందారు. సమాచారం అందుకున్న విజయానందరెడ్డి బుధవారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రకాష్, నాయకులు మధుసూదన్ రాయల్, విజయ్, సైమాన్ ఉన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

యాదమరి: వాహన చోదకులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, తద్వారా ప్రమాదాల బారి నుంచి రక్షణ పొందవచ్చని స్థానిక ఎస్‌ఐ ఈశ్వర్ చెప్పారు. ఆయన బుధవారం మండలంలోని సంతగేటు వద్ద వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ హెల్మెట్లు వాడక పోవడంతో ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారని చెప్పారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే భారీ జరిమానా విధిస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి



వైద్య శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు

గుడిపాల: గ్రామాల్లో అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని 104 డాక్టర్ పవన్ అన్నారు. మండలంలోని 197రామాపురంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 58 మందికి వైద్యసేవలను అందజేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుభాషిణి, దివ్య, అనురాధ, శశిలు పాల్గొన్నారు.

గ్రామీణులకు అపోలో సేవలు అందించాలి

తవణంపల్లె: గ్రామీణ ప్రాంతాలకు అపోలో ఆస్పత్రి సేవలను విస్తృత పరచాలని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. మండలంలోని అరగొండ అపోలో హాస్పిటల్లో బుధవారం సాయంత్రం యూరో లేజర్ అధునాతన మిషన్‌ను ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రారంభించారు. యూరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడాలేని విధంగా అరగొండ అపోలో హాస్పిటల్లో మూత్రపిండాల్లో రాళ్ళు తొలగించే అధునాతన యూరో లేజర్ మిషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అరగొండ అపోలో హాస్పిటల్ జనరల్ మేనేజర్ డాక్టర్ వినోద్, మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

ఉగ్రదాడులకు నిరసనగా ర్యాలీ



నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: బీజేపీ ఆధ్వర్యంలో నగరంలో ఉగ్రదాడులకు నిరసనగా బుధవారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు చేపట్టి శ్రద్ధాంజలి ఘటించారు. నాయకులు మాట్లాడుతూ, విహారయాత్రకు వెళ్లిన పర్యాటకులపై ఇలాంటి దాడులు చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ఉగ్రవాదులకు తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, శ్రీనివాసులు, చిట్టిబాబు, సత్య, కవిత, ప్రభాకర్‌నాయుడు, రామభద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.